కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
శనివారం 09, డిసెంబర్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

### నేటి నుంచి ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు బస్సుల్లో

# మహిళలకు ఫ్రీ జర్నీ..

**హైదరాబాద్, కెరటం న్యూస్:**

తెలంగాణలో మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. శనివారం మధ్యాహ్నం నుంచి రాష్ట్రంలో బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపింది. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇదొకటి. అయితే, సిటీ బస్సులతో పాటు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మిగతా 2లో..




### నూతన ప్రభుత్వ ఏర్పాటుతో

# టీఎన్జీఓ సంబరాలు


**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నూతన ప్రభుత్వ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం టీఎన్జీఓ జిల్లా అద్యక్ష,కార్యదర్శులు షేక్.అఫ్జల్ హసన్, ఆర్.వి.ఎస్ సాగర్‌ల పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం ఉద్యోగులు సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం ఐడిఓసిలో టీఎన్జీఓ జిల్లా మిగతా 2లో..









## నూతన ప్రభుత్వ ఏర్పాటుతో

# టీఎన్జీఓ సంబరాలు



(మొదటిపేజీ తరువాయి..)

అధ్యక్షులు అఫ్జల్ హసన్,సహచర ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేసి సంతోషం వ్యక్తం చేశారు.నూతనంగా సీఎం బాధ్యతలు చేపట్టిన ఏనుముల రేవంత్ రెడ్డి గారికి ,మల్లు భట్టి విక్రమార్క గారికి ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారికి ,తుమ్మల నాగేశ్వరరావు గారికి ఉద్యోగులు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అఫ్జల్ హసన్ మాట్లాడుతూ.. జిల్లాకు చెందిన భట్టివిక్రమార్క,ఉప ముఖ్య మంత్రి ,తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లకు క్యా బినెట్ మంత్రులు గా పదవులు రావడంతో జిల్లా అభివృద్ధి పథంలో పరుగులు పెట్టనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ముగ్గురు మంత్రులకుజిల్లా పక్షాన అభినందనలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు తాము శక్తి వంచన లేకుండా రెట్టింపు ఉత్సాహంతో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తామని స్పష్టం చేశారు. ఉద్యోగుల సమస్యలయిన సీపీఎస్ రద్దు,పిఆర్సీ ,డీ.ఏ బకాయిలను ప్రభుత్వం మినహాయించాలని ప్రతినెలా ఒకటవ తారీఖున జీతాలు వచ్చేలా కొత్త ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పది లక్షల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల కుటుంబాల ఆకాంక్షల మేరకు ప్రభుత్వం తో కలిసి పనిచేస్తామని ,రాష్ట్ర అభివృద్ధి కోసం, సంక్షేమ పథకాల అమలు కోసం ఉద్యోగులుగా ప్రభుత్వంతో కలిసి సమన్వయం చేసుకుని ముందుకెళతామన్నారు. ఉద్యోగుల ఆకాంక్షల మేరకు నూతన ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పలు అనుకూల నిర్ణయాలను ప్రకటించిందని, ఆయా మ్యానిఫెస్టో అమలుకోసం, ప్రభుత్వానికి అండగా ఉంటామన్నారు. నూతన ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయటంలో ప్రభుత్వ ఉద్యోగులుగా ముందుంటామని ఏ సందర్భంగా తెలిపినారు. కార్యక్రమంలో టీఎన్జీఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను,రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్. ప్రసాద్ రావు,టౌన్ అధ్యక్షులు



నాగుల్ మీరా, రూరల్ ,వై రా ,కల్లూరు యూనిట్ అధ్యక్షులు వెంకటరెడ్డి ,శివ స్వప్న ,సవర్జన్ పాల్ ,జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ , వై.శ్రీనివాసరావు ,పాషా ,మహిళవిభాగం జిల్లా అధ్యక్షురాలు శాబాసు జ్యోతి,ఉపాధ్యక్షురాలు ఎ. జ్యోతి,స్వర్ణ లతా ,మెడికల్ ఫోరమ్ అధ్యక్షులు బుద్దా రామకృష్ణ,వలి ,డీఈ ఓ ఫోరమ్ అధ్యక్షులు యూసఫ్ అహ్మద్ ,చావ శ్రీనివాసరావు ,హాస్పిటల్ ఫోరమ్ హబీబ్ ,లింగరాజు ల్యాండ్ రికార్డు ఫోరమ్ మురళి ,ఉపేందర్ ,ఇరిగేషన్ మయింటెనెన్స్ ఫోరం అధ్యక్షులు వెంకటి,కార్యదర్శి రమణారెడ్డి టౌన్ బాధ్యులు ,దేవేందర్ ,రామారావు ,రచన ,శ్రీదేవి ,జిలాని ,వెంకటేశ్వర్లు నంద కిశోర ,రెహ్మాన్ ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు బస్సుల్లో

# మహిళలకు ఫ్రీ జర్నీ..

(మొదటిపేజీ తరువాయి..)

స్థానికత గుర్తింపు కార్డు చూపించి ప్రయాణిం చవచ్చు ఆర్టీసీ ఎండీ రాష్ట్రంలో మహిళల ఉచిత బస్సు ప్రయాణం పథకానికి సంబంధించిన మార్గ దర్శకాలను ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వెల్లడించారు. మహాలక్ష్మి పథకానికి సంబంధించి మార్గదర్శకాలు విడుదల చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం 1.30 గంటలకు అసెంబ్లీ ప్రాంగణం నుంచి ఈ పథకం ప్రారంభిస్తాం. మహిళా మంత్రులు, సీఎస్, ఎమ్మెల్యేలు, మహిళా ఉద్యోగులు ఈ కార్య క్రమంలో పాల్గొంటారు. ప్రజా రవాణా వ్యవస్థలో చరిత్రా త్మక నిర్ణయం ఇది. ఈ పథకం ద్వారా ప్రజా రవాణాకు మేలు జరుగుతుంది. మహిళా సాధికారతకు దోహద పడుతుంది. కొవిడ్ తర్వాత దేశ వ్యాప్తంగా ప్రైవేటు వాహనాల సంఖ్య పెరిగింది. దీనివల్ల ఆర్టీసీపై తీవ్ర ప్రభావం పడింది. పెరుగు తున్న వాహనాల వల్ల రోడ్డు ప్రమాదాలు, కాలష్యం పెరుగుతోంది. ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల మహిళలకు రక్షణ ఉంటుంది. ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది.

## పంటలు నష్టపోయిన రైతాంగాన్ని

# ప్రభుత్వం ఆదుకోవాలి

- శాస్త్రీయంగా పరిహారం చెల్లించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం, కెరటం న్యూస్



మిచౌంగ్ తుఫాన్ వలన ఖమ్మం జిల్లాలో లక్ష ఎకరాలకు పైగా వరి, మిర్చి, మొక్కజొన్న తదితర పంటలు నీటిపాల్కై రైతులు తీవ్రంగా నష్టపోయారని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. పంట నష్ట పరిహారాన్ని శాస్త్రీయంగా అంచనావేసి రైతులకు పెట్టుబడితోపాటు కనీస కుటుంబ అవసరాలను తీర్చే విధంగా పరిహారం చెల్లించాలని నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత 10 సం.లుగా కె.సి.ఆర్. ప్రభుత్వం తుఫాన్లు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు రైతులను, ప్రజలను ఆదుకొనే బాధ్యతను విస్మరించిందని అలాంటి పాలనకు రైతులు చరమగీతం పాడిన విషయాన్ని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడ మిచౌంగ్ తుఫాన్ బాధితులను ఆదుకొనేందుకు రాష్ట్రానికి నిధులు యివ్వాలని డిమాండ్ చేశారు. నేలకొండపల్లి మండలం చెరువుమాధారంలో ఇల్లు కూలి భార్య భర్తలు చనిపోయారని వారికి 10 లక్షల కనీస పరిహారం చెల్లించాలని ఆయన కోరారు.

## తుమ్మలకు శుభాకాంక్షలు

# తెలిపిన అశ్రీఫ్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం అభివృద్ధి ప్రదాత రాష్ట్ర రోడ్లు , భవనాల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన



తుమ్మల నాగేశ్వరరావు కు అభినందనలతో శుభాకాంక్షలు తెలిపిన మాజీ నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ , మైనార్టీ యువ నాయకుడు మొహమ్మద్ అశ్రీఫ్ . జిల్లాకు మూడు మంత్రి పదవులు ఇచ్చి పెద్దపీఠం వేసిన సీఎం రేవంత్ రెడ్డికి మరియు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఖమ్మం జిల్లా ప్రజల రుణపడి ఉంటారని పేర్కొన్నారు.

# జిల్లాలోనే మొదటిసారి..

- యస్‌బిఐటిలో విద్యార్థులకు వివిధ ప్రముఖ బహుళజాతి కంపెనీ హెచ్ఆర్‌లతో ముఖాముఖి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళా శాలలో శనివారం నాడు ఖమ్మం జిల్లా చరిత్ర లోనే మొట్ట మొదటి సారి ఘనంగా వివిధ బహుళజాతి కంపెనీ ప్రతినిధులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కళాశాల చైర్మ న్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడుకు చెందిన ఐటిసి అకాడమీతో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా వారు ఈ కార్యక్రమాన్ని కళాశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఒక కంపెనీలో ఉద్యోగం రావాలంటే ఎలాంటి తర్ఫీదు అవసరం, కమ్యూనికేషన్ స్కిల్స్ ఎలా పెంపొందించుకో వాలి, ఇంటర్వ్యూస్కిల్స్ మిగతా ఉద్యో గులతో ఎలా మెలగాలి, ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్, మొదలగు అంశాల మీద 'క్లుప్తంగా తర్ఫీదు ఇవ్వడం జరుగనుందని అన్నారు. ఈ ముఖాముఖి కార్యక్రమానికి హెచ్.సి.యల్ కంపెనీ నుండి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శివప్రసాద్, సర్వీస నవ్ కంపెనీ నుండి డైరెక్టర్ జి.భాస్కర్, టీ.సి. యస్. కంపె నీ నుండి రీజియన్ హెడ్ సి.హెచ్. రిచర్డ్ కింగ్, బిర్లా సాఫ్ట్ కంపెనీ నుండి ఐ.టి. హెడ్ అబుబ్ బెకర్ మొదల గు వారు హాజరు అయ్యి, విద్యార్థులకు వివిధ అంశా ల మీద ఉన్న సందేహాలను క్లుప్తంగా వాటికి సంబంధించిన సమాధానాల ను వివరించ నునట్లు తెలిపారు. కావున ఈ మహత్తర కార్యక్రమంలో అధిక సంఖ్యలో కళాశాల విద్యార్థులు పాల్గొని, వాళ్ళ సందేహాల ను నివృత్తి చేసుకొని, సాఫ్ట్వేర్ రంగంలో తమ ప్రతిభను కనబరచి ఉన్నత స్థానాలకు అధిరోహించాలని తెలిపారు.



# తుమ్మలను అత్యధిక మెజారిటీతో గెలిపించిన
# యాదవ కురుమలకు కృతజ్ఞతలు

## పొంగులేటి ప్రధాన అనుచరుడు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్




ఖమ్మం నియోజకవర్గం లో దాదాపు 45,000 మంది ఉన్న యాదవ కురుమలు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇచ్చి తుమ్మలను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని , కాంగ్రెస్ పార్టీ హయాంలో నూతనంగా ఏర్పాటు అయిన ప్రభుత్వంలో రాజకీయాలకతీతంగా మరియు వర్గాలకతీతంగా సమస్యల్ని పరిష్కరించుకుందామనిపొంగులేటి ప్రధాన అనుచరుడు , డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు . ఖమ్మం లోనే తుమ్మల క్యాంపు కార్యాలయంలో యాదవ కురుమల సమావేశం జరిగింది . ఈ సమావేశంలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ ఎన్.ఎస్.పి స్థలంలో వెయ్యి గజాల లో కమ్యూనిటీ హాలు కట్టిస్తానని , మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విలీన గ్రామాలకు గొర్రెలకు బదులు పాడి గేదెలు ఇప్పిస్తానని , గొర్రెల మార్కెట్ యార్డును అభివృద్ధి పరుస్తానని వాగ్దానాలు ఇచ్చి మోసం చేశారని అంతేకాకుండా యాదవ కురుమలలో చీలికలు తెచ్చి , నచ్చని వారిపై అక్రమంగా కేసులు పెట్టి దౌర్జన్యంగా జైలుకు పంపించిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు . ఆ పాపం తగి లిందని , కసితో యాదవ కురుమలు ఓడించారని దుయ్యబట్టారు . కుట్రలు కుతంత్రాలు తెలియని మచ్చ లేని ప్రజా నాయకుడిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు కేవలం ప్రజా సంక్షేమం అభివృద్ధిని మాత్రమే కాంక్షిస్తారని , అదేవిధంగా నీతి నిజాయితీలకు మారుపేరైన జిల్లావ్యాప్తంగా మల్లు భట్టి విక్రమార్క , పొంగులేటి శీనన్న , తుమ్మలను అఖండ మెజారిటీతో గెలిపించిన మనమంతా , వారి హయాంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యాదవుల , కురుమల సమస్యలను పరిష్కరించుకుందామని కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో ప్రకటించిందని తెలిపారు . ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జాతీయ నాయకులు ఈర్ల వరప్రసాద్ , మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు , బమ్మిడి శ్రీనివాస్ , జోనబోయిన పాపయ్య , సత్తి మోహన్ రావు , అంగడాల నరసింహారావు , దొంత బోయిన ఉపేందర్ , చంద్రకాని వెంకన్న , కాలువ నరసింహారావు , చంద్రకాని లింగయ్య , బట్ట కోటేశ్వరరావు , మారుతి రామారావు , మెరిగల ఉపేందర్ , పొదిల పెద్ద పాపారావు , పొదిల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



### నిర్మాణంగా పార్టీ బలం తగ్గలేదు
# ప్రజా బలాన్ని పెంచుకుందాం..
## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

తిరుమలాయపాలెం, కెరటం న్యూస్:

పార్టీ నిర్మాణంగా బలం తగ్గలేదని, ఎన్నికల్లో వచ్చిన ఓట్లు ఆధారంగా ప్రజా మద్దతు తగ్గిందని, మద్దతు పెంచుకునే దానికోసం ప్రజా సమస్యలపై సమస్యల పోరాటాలు నిర్వహించాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. స్థానిక తిరుమలాయపాలెం గజ్జల వెంకటయ్య భవనంలో అంగిరేకుల నరసయ్య అధ్యక్షుడు జరిగిన మండల జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తమ్మినేని వీరభద్రలో మాట్లాడుతూ రానున్న కాలంలో ప్రజా సమస్యల మీద తిరుగులేని పోరాటం చేసేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల్లో వచ్చిన ఓట్లు ఆధారంగా పార్టీ ప్రజాదరణ తగ్గింది అనిపిస్తుంది అని, పార్టీ నిర్మాణంగా శాఖలు మండల కమిటీలు జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ వరకు పటిష్టంగా ఉన్నట్లు ఆయన సందర్భంగా తెలియజేశారు. ఈ ప్రలోభ ఓట్ల కాలంలో ఎంతో క్రమశిక్షణతో నాయకులు కార్యకర్తలు పని చేశారని వారందరికీ అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తు కాలమంతా ఉద్యమాల కాలమని , కావున కార్యకర్తలు నాయకులు పోరాటలు సిద్ధంగా ఉండాలని అని సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్,మండల ఇన్చార్జి షేక్ బషీరుద్దీన్, మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, నాయకులు వేగినాటి వెంకట్రావు, తుల్లూరి నాగేశ్వరరావు, దాసరి మహేందర్ నాగాటి సురేష్, వీరన్న, స్వామి, వెంకటేష్ ,హిమాం, రవి,సుగుణమ్మ, పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

### మాటూర్ హైస్కూల్ ఎన్.ఎం.ఎం.ఎస్ విద్యార్థులకు
# పరీక్షా సామాగ్రి వితరణ

- క్రీడలలోనే కాకుండా ప్రతిభా పరీక్షలకు ం చేయూత అందిస్తున్న పి ఇ టి రమాదేవి

మధిర, కెరటం న్యూస్

డిసెంబర్ 10న ఖమ్మంలో జరగబోయే జాతీయస్థాయి ప్రతిభా పరీక్ష ఎన్ఎంఎంఎస్ కు సిద్ధమవుతున్న మాటూరు హైస్కూల్ విద్యార్థులకు ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు గుంటుపల్లి రమాదేవి పరీక్షా సామాగ్రి వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి మాట్లాడుతూ ఎన్.ఎం.ఎం.ఎస్ ప్రతిభ పోటీ పరీక్షలలో ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు చొప్పున నాలుగు సంవత్సరాలు ఉపకార వేతనంగా అందుతాయని తెలిపారు. గత సంవత్సరం పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఈ సంవత్సరం ఎక్కువ మంది విద్యార్థులు ఎన్.ఎం.ఎం.ఎస్ కు ఎంపిక కావాలని కోరారు. అదనపు తరగతులు నిర్వహిస్తూ ఎన్.ఎం.ఎం.ఎస్ కు ప్రత్యేక శిక్షణ అందించిన పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. గత 5 సంవత్సరాలనుండి పరీక్ష సామాగ్రి ఉచితంగా అందిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న పి ఇ టి రమాదేవిగారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దీవి సాయి కృష్ణమాచార్యులు, సంక్రాంతి శ్రీనివాసరావు కొలగాని ప్రసాదరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, చౌడవరపు సునీత, రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు, వేము రాములు, గుంటుపల్లి రమాదేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఎంపీ నామ ఆకాంక్ష

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



ఇంట్లో ప్రమాదవశాత్తు గాయపడి, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు త్వరగా కోలుకోవాలని పార్టీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆకాంక్షించారు.ఈ మేరకు శుక్రవారం ఇక్కడ ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.దేవుని ఆశీస్సులతో త్వరగా కోలుకుని ప్రజా క్షేత్రంలోకి వచ్చి ప్రజలకు సేవలందిస్తారని పేర్కొన్నారు .అద్భుత పాలనతో కేసీఆర్ ప్రజల హృదయాల్లోనే ఉన్నారని చెప్పారు. కేసీఆర్ కు ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని నామ నాగేశ్వరరావు అన్నారు.

# నూతన ప్రభుత్వానికి అభినందనలు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎనుముల రేవంత్ రెడ్డికి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నీటిపారుదల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రోడ్లు భవనముల శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు రాష్ట్ర మంత్రులకు నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులకు బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సంద ర్భంగా తెలంగాణ ప్రజలు ఆశించిన మంచి సుపరిపాలన అందిం చాలని లింగాల రవికుమార్ ఆకాంక్షించారు ప్రగతి భవనకు జ్యోతిబాపూలే పేరు నామకరణం చేయడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లింగాల రవికుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు ప్రజా దర్బార్ నిర్వహించడం అభినందనీయమని లింగాల అన్నారు.

### కల్లూరి శ్రీనివాస్ మృతికి
# టీఎన్జీఓ సంతాపం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



రోడ్ ఆక్సిడెంట్ లో మృతి చెందిన శ్రీనివాస్ మృతికి ఈ రోజు 11:30 గంటలకు ఐ డి ఓ సి లో జరిగే కార్యక్రమంలో సంతాపం తెలియ చేయాలనీ ఖమ్మం జిల్లా టీ ఎన్ జీ ఓ యూనియన్ నిర్ణయం ఆదివారం రోజు జరిగే శ్రీనివాస్ అంతక్రియలలో పాల్గొనాలని పిలుపు. నిన్న సాయంత్రం శ్రీనివాస్ ప్రమాద వార్త విన్న వెంటనే జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చుంచు వీరనారాయణ ప్రమాద స్థలానికి చేరుకొని అన్నం ఫౌండేషన్ సహాయంతో మృత దేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అఫ్జల్ హసన్ కార్యదర్శి సాగర్ లకు సమాచారం అందించారు. సమాచారం తెలిసిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృత దేహాన్ని సందర్శించి పోలీస్ శాఖ వారితో మాట్లాడి కేసు నమోదు చేయించి సంబంధిత డాక్టర్ తో మాట్లాడి ఉదయం త్వరగా పోస్టుమార్టం నిర్వహించాలని కోరినారు. అలాగే వారి కుటుంబానికి ప్రఘాడ సానుభూతి తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ ,కార్యదర్శి సాగర్ ,అసోసియేట్ అధ్యక్షులు చుంచు వీరనారాయణ ,కల్లూరు యూనిట్ అధ్యక్షులు సవర్జన్ పాల్ ,మధిర యూనిట్ ఉపాధ్యక్షులు పాషా ,మెడికల్ ఫోరమ్ అధ్యక్షులు బుద్దా రామకృష్ణ ,నగేష్ ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.